# అభ్యర్థుల నిర్ణయంలో ఆంతరంగిక రాజకీయాలు

జిల్లాలో అన్నిపార్టీలూ, అన్నిసీట్లకు అభ్యర్థులను నిర్ణయించడం పూర్తి అయింది. బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసుకూడా సీట్లను భర్తీ చేయ గలిగింది. నామినేషన్లుకూడా దండిగానే పడ్డాయి. ముఖాముఖి పోటీ అనేది ఈ ఎన్నికల్లో కలికానికైనా కన పడడంలేదు.

అభ్యర్థుల నిర్ణయంలో అందరికంటే చిక్కుల నెదుర్కొన్నది, నిష్టూరాలకు గురియైంది, అసంతృప్తులను కల్గించుచున్నది జనతాపార్టీ. ఉదయగిరి, సర్వేపల్లి, రాపూరు స్థానాలు ఢిల్లీలో కూడా మల్లగుల్లాలు పడ్డాయి.

జనతాలో ఆఖరున చేరినా, అనుకున్న స్థానాలు సంపాదించుకొని, అందులో కూడా తమ ఆధిక్యతను నిల్పుకోగలిగిన వారు ఆనంవారు. ప్రస్తుత సభ్యుడుగా వెంకటరెడ్డిగారికి నెల్లూరు స్థానం వచ్చింది; కాని భక్తవత్సలరెడ్డికి సర్వేపల్లి సాధించుకోవడమే విశేషం. ఒక సమయంలో వారికి సర్వేపల్లి వస్తుందనే నమ్మకంలేదు; అసలు మొదటినుంచీ నమ్మకంలేదు. అందువల్లనే రాపూరు టిక్కెట్టు దరఖాస్తు పెట్టిన నారసింహారెడ్డిని ఆక్కడే హెచ్చరించారట, రాపూరుకు తమలో ఒకరు రావలసివస్తుందేమో

మా పరిశీలకుడు

నని! కాని ఆఅవసరం లేకుండాపోయింది. జనతాపార్టీ స్థాపనమొదలు ఆ పార్టీలో వుంటూ, జిల్లాపార్టీ అధ్యక్షుడుగాకూడా వుంటున్న సోమిరెడ్డి రాజగోపాలరెడ్డికి కాకుండా, నిన్నచేరిన భక్తవత్సలరెడ్డికి వస్తుందని ఎవరైతేమాత్రం ఎట్లా వూహించగలరు? జనతా నిజాయితీకలిగిన పార్టీ అయితే ఆవిధంగా జరగడానికి ఎట్లావీలుంటుంది? అవకాశవాదంలో అన్నిపార్టీలను తలదన్నిందికాబట్టి, నీతినియమాలను గంగార్పణచేసింది కాబట్టి జనతాపార్టీ ఈ విధంగా చేయగలిగింది. రాజగోపాలరెడ్డికి కాకుండా భక్తవత్సలరెడ్డికి సీటు వచ్చిందనే ఆక్కసుతో అంటున్న మాట కాదిది; ఇద్దరిలో ఎవరు అభ్యర్థిఅయినా జనతాపట్ల మా వైఖరి ఒకటే. కాని ఎన్నో ఆశలనుకల్పించి, ఎన్నో ధర్మపన్నాలను వల్లించినపార్టీ, ప్రారంభంలోనే ఇంతటి దివాళాకోరు వైఖరి నవలంబించడంపట్ల దిగ్భ్రమ, విచారము కల్గినందువల్ల అన వలసివస్తున్నది.

రాజగోపాలరెడ్డి అభ్యర్థిత్వ సమంజసత్వాన్ని జనతాపార్టీ నాయకులందరూ, ఆఖరుకు రాష్ట్రపతి సంజీవరెడ్డికూడా గుర్తించారు; ఒక సమయంలో రాజగోపాలరెడ్డే అభ్యర్థి అనుకోవడం జరిగిందట; వెంటనే అడ్డం తిరిగింది. ఇంతకూ

—కొరవ 10 వ పేజీలో

# పదకొండు నియోజకవర్గాలలో 85 నామినేషన్లు

అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల గడువు 1 తేదీ సాయంత్రంతో ముగిసింది. మందిరోజు 31 తేదీ ఒక్క ఆరోజే యమ రష్; ముక్కాలుమువ్వీసం నామినేషన్లు ఆరోజున్నే పడ్డాయి. నామినేషన్ల పత్రాల పరిశీలన 2 తేదీ పూర్తయ్యింది. రేపు 4 తేదీ దాకా ఉపసంహరణలకు గడువుంది. అంతటితో ఈ ఎన్నికల తొలి ఘట్టం ముగుస్తుంది; కోడిపుంజులు కదన కుతూహలంతో రంగంలోదిగుతాయి.

ఇప్పటి నామినేషన్లకంటె రేపు ఉపసంహరించుకోబోయేవారెవరో మనం ఊహించుకోవచ్చు. మొత్తం దాఖలయిన నామినేషన్లు 85. నియోజకవర్గాలవారీగా అభ్యర్థుల జాబితాయిది–

నెల్లూరు

జనతా- ఆనం వెంకటరెడ్డి; ఇం. కాం– కె. వి. సుబ్బారెడ్డి, కలవకూరుచంద్రశేఖర రెడ్డి (డమ్మీ). కాంగ్రెసు- మాదాల గోపాలయ్య; సిపిఐ (ఎం.ఎల్.)- ఎగా. వి. కృష్ణయ్య, సుంకరచెన్నయ్య (డమ్మీ) స్వతంత్రుడు- తుమ్మల వెంకట్రామరెడ్డి; ఎ.డి.ఎం.కె- పి. వెంకటేశ్వర్లు; డి.ఎం.కె- కలీముద్దీన్ మహమ్మద్.

ఈ తొమ్మిదిలో రెండు డమ్మీపోగా, మిగిలేవిఏడు?– రోదనస్యా!

కోవూరు

ఇందిరా కాంగ్రెసు- పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, పెళ్ళకూరు ప్రభాకరరెడ్డి (డమ్మీ); సిపిఐ- గునుపాటి రామచంద్రారెడ్డి, కె చంద్రమోహనరెడ్డి (డమ్మీ); సిపిఎం- బక్కా వెంకురెడ్డి, వి. శ్రీహరిరావు (డమ్మీ); స్వతంత్రులు- తుంగా రాజగోపాలరెడ్డి, వీరారెడ్డి కోటింరెడ్డి, గుమ్మూరు ఆదిశేషయ్య, షేక్ దాని బాషా, ఒబ్బారెడ్డి దశరథరామరెడ్డి మొత్తం 11. ఇన్ని నామినేషన్లు, ఇంతమంది ఇండిపెండెంట్లు ఉదయగిరితర్వాత మరే నియోజకవర్గంలోనూ లేరు. జనతా, కాంగ్రెసు అభ్యర్థులు లేకపోవడమే ఈ 'కొల్ల'కు కారణమా?

అల్లూరు

జనతా- రేబాల దశరథరామరెడ్డి బెజవాడ దశరథరామరెడ్డి (డమ్మీ); ఇందిరా కాంగ్రెసు- గ్రిద్దలూరు సుందరరామయ్య, కాంగ్రెసు- మేనకూరు బాలకృష్ణారెడ్డి, ఎ డి ఎం కె- నూకలపాటి రామరెడ్డి, ఫణికుమార్ రెడ్డి (డమ్మీ); స్వతంత్రులు- కరేటి సుందరరామరెడ్డి, కోటింరెడ్డి వీరారెడ్డి, అల్తూరు కోదారెడ్డి, మెట్టు సుబ్బారెడ్డి.

ఆత్మకూరు

జనతా: బి.వి. కొండయ్య; ఇం. కాం: డాక్టరు వి. సుందరరామరెడ్డి; బి. యానాది రెడ్డి (డమ్మీ); కాంగ్రెసు: కె. శ్రీహరి నాయుడు. ఇక్కడ ఇండిపెండెంట్ల బెడదే లేదు–హాయి!

రాపూరు

జనతా: లేగా నారసింహారెడ్డి ఏ. వి. నరసింహాప్రసాద్ (డమ్మీ). ఎం. ఆదినారాయణరెడ్డి (డమ్మీ); ఇం. కాం- నువ్వుల వెంకటరత్నం; కాంగ్రెసు- కాకాని రమణారెడ్డి. ఇక్కడకూడా ముక్కోణపు పోటీ.

–కొరవ 11వ పేజీలో


## నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిని

B. A., B. L.,

## గెలిపించండి!

వెంకటగిరి నియోజకవర్గ ఓటర్లకు విజ్ఞప్తి

వెంకటగిరి తరతరాలుగా వెనుకబడిన నియోజకవర్గము

ఇందిరాగాంధీగారు

బలపరుస్తున్న అభ్యర్థి

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి

ప్రజల మనిషి



వెంకటగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిచేయగల వ్యక్తి. శాసన సభలో అన్నివర్గాల ప్రజల అవసరాలు ప్రతిధ్వనింపజేయగలిగిన వక్త. దయచేసి ఇందిరమ్మ బలపరచే అభ్యర్థి శ్రీనివాసులురెడ్డిని గెలిపించి వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధికి దోహదం కల్పించ ప్రార్థన.

ఇట్లు

—చల్లా వెంకటకృష్ణారెడ్డి

సర్పంచ్, కామకూరు.



## ప్రత్తి పండించు రైతులకు శుభవార్త!

ది ఐ. సి. యం. ఎఫ్. కాటన్ డెవలప్‌మెంట్ వారి

మేలురకం కల్తీలేని

"కృష్ణ" ప్రత్తి

విత్తనములు మావద్ద లభించును.

వివరములకు

INDIA SEEDS BUSHEL CORPORATION

M/s. ఇండియా సీడ్స్ కార్పొరేషన్

జిల్లా కోర్టు ఎదురుగా, అరవిందనగర్

నెల్లూరు - 524003

PHONES : 1264, 1602, 1853.

# గుర్తు గొడవ

ఇందిరా కాంగ్రెస్ ఎన్నికల గుర్తు వివాదం గురువారం మధ్యాహ్నంవరకు తేలలేదు. తమదే అసలు కాంగ్రెస్ అని, ఆవుదూడ తమకే రావాలని ఇందిరా కాంగ్రెస్ చేసిన వాదనను ఎలక్షన్ కమిషన్ నిరాకరించింది; సుప్రీంకోర్టు కూడా ఎలక్షన్ కమిషన్ నిర్ణయంపై జోక్యం కల్పించుకొనటకు నిరాకరించింది. అంటే ఇందిరా కాంగ్రెస్ ఆవుదూడ గుర్తును కోల్పోయింది. కాబట్టి మరొక గుర్తును తమకు కేటాయించవలసిందిగా ఇందిరాకాంగ్రెస్ కోరింది. మొన్నటి ఎన్నికల్లో తమకొచ్చిన ఓట్ల వివరాలను ఇవ్వవలసిందిగా ఇందిరా కాంగ్రెస్‌ను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ కోరారు. దానిపై నిర్ణయం ఈ రోజు (గురువారం) సాయంకాలం రావాలి. జాతీయపార్టీగా సింబల్ కేటాయింపుకు వ్యవధి చాలదని, అందువల్ల ఇందిరా కాంగ్రెస్‌కు ప్రత్యేక సింబల్ ఇవ్వడం సాధ్యం కాకపోవచ్చునని పత్రికలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నాయి. ప్రత్యేక సింబల్‌ను ఎలక్షన్ కమిషన్ నిరాకరించినా ఆశ్చర్యం లేదేమోనని పిస్తుంది.

ఈనాటివరకు సింబల్ ఏదైనా తెలియనందువల్ల ఇందిరా కాంగ్రెస్ వాదులు గందరగోళంలో పడిపోయారు; ఆపార్టీ అభ్యర్థులూ నిరుత్సాహంలో వున్నారు. అది సహజమే. అక్షరాస్యత తక్కువగా గల మనదేశంలో గుర్తుకే ప్రజలకు ప్రధానం. ఆవుదూడ గుర్తు పాలుత్రాగే బిడ్డకు కూడా పరిచయమైపోయింది. ఆవుదూడ అంటే ఇందిరాగాంధీ అనే సామాన్య ప్రజల నమ్మకం. నిజమైన కాంగ్రెస్ ఇందిరాగాంధీది కాకపోవచ్చు; ఆవుదూడ గుర్తు అసలు కాంగ్రెస్ ఏదో దానికే కేటాయించడం సమంజసం కావచ్చు; కాని ఆవుదూడకు ఇందిరాగాంధీ వల్లనే గుర్తింపు వచ్చింది, జనరంజకత కల్గింది. ఆ సత్యాన్ని ఎవ్వరూ కాదనలేరు.

అసలు ఇందిరాగాంధీ తనదే అసలు కాంగ్రెస్ అనడం, ఆవుదూడ గుర్తు తనకే రావాలని పేచీ పెట్టడం ఆమెకే నష్టదాయకమైంది. దానివల్ల విలువైన కాలం ఎంతో వ్యర్థమైంది. కాంగ్రెస్ అని పెట్టుకున్నందువల్ల ఆస్తిపాస్తులసంగతి ఏమోగాని, మరే విధంగానూ అనుకూలత కనపడదు. సోషలిస్టు కాంగ్రెస్ అనో, మరేదైనా నో పేరుపెట్టుకొని వుంటే స్పష్టంగా వుండేది, శుభ్రంగా వుండేది. ఎన్నిక గుర్తు విషయంలో కూడా అంతే. నమ్మకంలేని ఆవుదూడ కోసం పెనుగులాడడం కంటే, మొదటనే వేరొక సింబల్ కోరుకొని వుంటే, అది కేటాయించబడి, ప్రజలకు ఈపాటికి పరిచయమైపోయి వుండేది. [illegible] తనను తన పార్టీని అభిమానించే ప్రజలను గందరగోళంలో, అయోమయంలో పెడుతున్నారు ఇందిరాగాంధీ.

ఎన్నికగుర్తు విషయంలో హాజర గిలిన వెనుకబడిన ప్రజలు ఆరాటంలోనే వున్నారు; అనుక్షణం వేయి కళ్ళతో గమనిస్తూనేవున్నారు ఇందిరా గాంధీ కాంగ్రెసుకు ఏ గుర్తు కేటాయించ బడుతుందా అని ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఇందిరా కాంగ్రెస్ కోరినగుర్తు దానికి కేటాయించకుంటే, ఆపార్టీ నష్టపడడం అవుతుంది, ఆ పార్టీని గుడ్డిగా అభిమానిస్తున్న అమాయకులైన పేద ప్రజలు [illegible] ఆశాభంగం పొందవచ్చుగాని, ఆ పార్టీ అభ్యర్థులు ఏగుర్తు కేటాయించినా వారు పొరపాటు పడే స్థితిలో మాత్రం లేరు.

వ్యవధివుందో లేదో, నియమనిబంధనలు అనుమతిస్తాయో లేదోగాని ప్రస్తుతం ఇందిరా కాంగ్రెస్ కోరిన ఎన్నిక గుర్తును ఎలక్షన్ కమిషన్ ఆ పార్టీకి కేటాయించకుంటే, దురుద్దేశ్యంతో, పలుకుబడులకు లొంగి అలాగ చేసిందనే అపవాదుకు గురికావలసివస్తుంది అంతే కాదు, ఇందిరాగాంధీమీదవున్న కక్షకొద్దీ జనతా ప్రభుత్వం ఈ పని చేయించిందనే అపోహకూడా తప్పదు. అందువల్ల ఎలక్షన్ కమిషన్ ఈ విషయంలో ప్రజాభిప్రాయాన్నికూడా గమనించి, ఉదారంగా వ్యవహరించాలని కోరుతున్నాము. ★

# కుటుంబాలేకాదు, వ్యక్తుల గుత్తాధిపత్యమూ పోవాలి!

రాజకీయాల్లో కొన్ని ‘కుటుంబాల గుత్తాధిపత్యం - దేశంపతనం’ అని (జనవరి 27) వాస్తవాన్ని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు. ప్రజాస్వామ్యంలో కుటుంబాల గుత్తాధిపత్యం ఏర్పడిందంటే, అది ప్రజాస్వామ్యవ్యవస్థకే ముప్పు తెచ్చిందన్నమాట. ఆ ముప్పు మనదేశంలో [illegible]గావుంది!

కుటుంబాల గుత్తాధిపత్యం అంటూ మనజిల్లాలో కొందర్ని చూపి ఉదహరిస్తారు. కాని అంతకంటే ప్రమాదం కొందరువ్యక్తుల గుత్తాధిపత్యం. అది కాంగ్రెసే కానివ్వండి, జనతాయే కానివ్వండి, మరొకటి ఇంకొకటి కానివ్వండి, కొంతమంది వ్యక్తుల గుత్తాధిపత్యంక్రిందనే పార్టీలు రాజకీయాలు నడుస్తున్నాయన్నది నగ్నసత్యం.

మనజిల్లా రాజకీయాలనే చూడండి. కొన్ని పేర్లు గత పాతిక ముప్పయ్యేళ్ళుగా పాతుకొనిపోయివున్నాయి. ఏ పదవి వచ్చినా, ఏ ఎన్నిక జరిగినా, ఏ సంస్థను పాలించే అవకాశం ఏర్పడినా ఆ పాత పేర్లే ముందుకొస్తున్నాయి. రాజకీయాలను ఒక వృత్తిగా మార్చుకొంటున్నారు వాళ్ళు. ఎప్పుడైతే రాజకీయాలు వారికొక వృత్తి అయ్యాయో, ఆ వృత్తులు ఇతరులను అందులో ప్రవేశించనివ్వరు జాగ్రత్తపడ్తారు.

రేపటి ఎన్నికల్లో అటువంటి వృత్తి రాజకీయవాదులు చాలామంది అభ్యర్థులుగా తయారుకావడం గమనార్హం. ఆనం వెంకటరెడ్డి ఆనం భక్తవత్సలరెడ్డి, రేబాల దశరథరామరెడ్డి, మేకపాటి [illegible]రెడ్డి, పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, గునపాటి రామచంద్రారెడ్డి, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, బి. సి. కొండయ్య, పిట్టి వెంకటసుబ్బయ్య, ఎం. [illegible] ఆ కోవకు చెందినవారే. ఈవిధంగా రాజకీయాలను వీరు, మరి కొందరు ఏళ్ళ

## మేము - మీరు

పూర్వగా గుత్తకు తీసుకున్న సంగతి జిల్లా అంతటికీ అనుభవమే! ఇకా ఈఎన్నికల్లో కూడా వారికే అభ్యర్థిత్వాలు వద్దాయంటే ఏమనుకోవాలి?

కుటుంబాల గుత్తాధిపత్యంకన్నా వ్యక్తి గుత్తాధిపత్యమే! ఎప్పుడైతే ఒక వ్యక్తి రాజకీయాలను తన స్వప్రయోజనాలకు, అధికారకు వినియోగించుకొని, దాన్నే తన వృత్తిగా చేసుకొంటాడో, అప్పుడిక ఇతరులను - ముఖ్యంగా కొత్తవార్ని - అందులోకి రానివ్వకుండా వుండేందుకు తన కుటుంబసభ్యులనే రంగంలోకి తీసుకొస్తాడు. అటువంటివారు నేరుగా రాజమార్గంద్వారా రాలేకపోక, సాధారణంగా దొడ్డి గుమ్మంనుండి రాజకీయాల్లో చొరబెట్టబడ్తారు. ఆ విధంగా కుటుంబాల పెత్తనం ఏర్పడుతుంది కనుక ఇదొక ‘జాతి’గా తయారవుతుంది. ఏనాటికైనా

—కొరవ 7వ పేజీలో



# రాపూరు నియోజకవర్గ ఓటర్లకు

## ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి విజ్ఞప్తి

మహాశయులారా!

గత ఎన్నికలలో పెనుతుఫానువంటి రాజకీయ తాకిడులకు ఎదురునిలచి మీ ఆదరణ ఆప్యాయతలతో నన్ను శాసన సభ్యునిగ చేసితిరి. మీరు ఆదరముతో నాపై వుంచిన గురుతర బాధ్యతను సక్రమముగ నిర్వహించుటలో నేను అశ్రద్ధ చేయలేదని భావిస్తున్నాను.

ఈ మాసాంతములో జరుగనున్న ఎన్నికలలో ఇందిరా కాంగ్రెసు అభ్యర్థిగ పోటీచేయుచున్నాను. నాపై మునుపటికన్న మిన్నగ మీ ప్రేమాభిమానములుజూపి

**పవిత్రమైన మీ ఓటును హస్తం గుర్తుకే వేసి గెలిపించ ప్రార్థన.**

నిస్వార్థముగ నిరంతరము మీకు సేవచేయు భాగ్యము కలిగించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.



**పోలింగ్ తేది : 25-2-78**

—నువ్వుల వెంకటరత్నంనాయుడు





పొదలకూరు చిరుధాన్య పరిశోధనాకేంద్రంలో పర్యవేక్షణతో పెరగవండిన సి ఎస్ హెచ్ 5 జొన్న - ఎడమవైపు చిత్రంలో చేవాక కంకిని పట్టుకొనివున్న వ్యవసాయశాఖ డిప్యూటీడైరెక్టరు వి. బాలసుబ్రహ్మణ్యం, రిసర్చి ఆఫీసరు పి. వెంకటరావు; మొదటి చిత్రం 90 N వేసిన పైరు; రెండవ చిత్రం నత్రజని పొర్తిగా వేయని పైరు.

# పెళ్ళాంబిడ్డల్ని పోషించలేని గృహయజమాని స్థితిలోవుంది మనవ్యవసాయవిశ్వవిద్యాలయం!

దేశం ప్రగతి తెలియదుగాని, మన రాష్ట్రంలో పరిశోధనాస్థానాలు వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రింద వుండడం మాత్రం దురదృష్టం కావడమేనని చెప్పక తప్పదు. ఇది దేనిమొదలు పొదలకూరులోని చిరుధాన్యపరిశోధనా స్థానంవరకు నెల్లూరు జిల్లాలోని పరిశోధనా కేంద్రాలు కలిస్తున్న దర్శనాన్ని, దుస్థితినిబట్టి చెప్పాను పై విధంగా అనుకోక తప్పడం లేదు. అటువంటి అనాదరణస్థితిలో వున్నాయవి!

నెల్లూరు రైస్ రిసర్చ్‌స్టేషన్ దుస్థితిని గూర్చి ఇదివరకు నేను మాట్లాడ ప్రస్తావించుకున్నాము. దాదాపు కరువుతోటి మేలైన వరిగింజ మొలగొలుకులను ప్రసాదించింది ఆ రిసర్చి స్టేషన్; కాలానుగుణంగా ఆ రకాన్ని అభివృద్ధిపరుస్తూ కొత్త మొలగొలుకుల రకాలను (9672, 9674) సృష్టించింది ఆ స్టేషన్. ఆ పరిశోధనా కేంద్రంనుండి ఇంకా ఎన్నో అభివృద్ధి రకాలు రావలసివుంది. మొలగొలుకులలోనే స్వల్పకాలికపంటగా, తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడినిచ్చే రకం కావాలి. ఎదగారుకు సరిపడే ఒక మొలగొలుకులరకాన్ని ఈపరిశోధనాకేంద్రం అన్వేషించాలి. అంతేకాదు; బియ్యం అధికమైన మొలగొలుకులరకం ఇక్కడ తయారు కావాలి. నెల్లూరు రైతాంగానికి ప్రాణప్రదమైన, వారి వున్నతికి ప్రధాన కారణమైన ఈ పరిశోధనా కేంద్రం కూర్చునేటందుకులేక, రిసర్చికి లేబొరేటరీ భవనంలేక, ఉత్పత్తియైన విత్తనాలు దాచుకునే స్టోరురూంలేక, ఏ సౌకర్యమూ లేక దౌర్భాగ్యస్థితిలో వుండింది. మొలగొలుకు పండించుకునే రైతు ఎకరాకు ఒక్కరూపాయి యివ్వగలిగితే, కొన్ని కొన్ని సౌకర్యాలైనా ఏర్పడతాయని మేము ఎన్నోసార్లు వ్రాశాము. రైతాంగమంత స్వార్థపరవర్గం, సంకుచితవర్గం సమాజంలో లేదనిపిస్తుంది. లేకుంటే తమ జీవనం వుండే ఆ పరిశోధనా కేంద్రాన్ని ఆ స్థితిలో పెట్టుకోగల్గుతారా? విజ్ఞప్తిచేసినా ఒక్కరూపాయి యివ్వడానికి ఒక్కరైనా ముందుకు రాకుండావుంటారా? రైతులకంటే వ్యవసాయ విశ్వవిద్యాలయమే మేలనిపించింది; వీళ్ళిద్దరికంటే కూడా పరాయివాడైన కలెక్టరు అర్జునరావు మరెంతగానో మేలనిపించాడు. ఆందోళనను గమనించి, వ్యవసాయ విశ్వవిద్యాలయం భవననిర్మాణానికి కొంతనిధిని సమకూర్చింది; దాని దుస్థితిని చూచిన అర్జునరావు తన ఫాండ్‌నుండి కొంత సహాయం చేశారు. అర్జునరావు సహాయంతో భవననిర్మాణం పూర్తిఅయింది; ఒకనాడు అద్దెకొంపలో కాపురమున్న పరిశోధనా కేంద్ర కార్యాలయం స్టేషన్ ఆవరణంలోని ఆ భవనంలోకే మారింది. విశ్వవిద్యాలయం నిధులతో ఆ భవనం విస్తరిస్తున్నది. ఈ రెండు భవనాలు చాలవు; ఇక్కడి పరిశోధకులకు గృహవసతి కావాలి; పరిశోధనావకాశాలను పెంచాలి.


## నిమిషాలలో మాయమయిన జలుబు!



# అమృతాంజనం




జలుబు, తలనొప్పి, బెణుకులు, కండరాలనొప్పి—వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. బాధగా వున్న చోటుమీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 75 సంవత్సరాలపైగా ఇంటింటి కీర్తిపై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గర వుంచుకోండి. అమృతాంజనం అరాకేనే పెద్దసీసాలలోనూ, చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషదాలు కలిసినది.
నొప్పులను, జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్ AM-5980


పొదలకూరు చిరుధాన్య పరిశోధనా కేంద్రంకూడా, చిరిగిపోయిన బట్టలతో, శుష్కించిన దేహంతోవున్న మనిషివలె, ఎంతో పేదగా, దీనంగావుంటుంది. ఆశ్చర్యకరమేమిటంటే; అంతకుముందు పూరిగుడిసెకూడా వుండేదికాదు, ఆరోజు రిసర్చి స్టేషన్ అనిపించేదికాదు; అనగాన వుండగ నంగునేని రైతుపొలాల్లో ఒకటిగా అనిపించేది. అర్జునరావు ఇక్కడా పుణ్యంకట్టుకున్నారు; తన ఫాండ్ నిధులనుండి కొంత డబ్బునిచ్చారట. ఆ సహాయంతో ఒక షెడ్డు కట్టారు. ఆ స్టేషన్‌లో పనిచేసేవారు తలదాచుకోడానికి, మందులు మొదలు గింజల్ని పెట్టుకోడానికి వసతి లభించింది. చిమ్మెం కట్టి గేట్లుపెట్టారు; ఇప్పుడుకొంతవరకు గుర్తుపట్టవచ్చు, ఇది రైతుతోటా చేనుకాదని, మరేదో ప్రత్యేకత ఇక్కడుందని గుర్తుపట్టవచ్చు. ఏమీ సంబంధంలేని అర్జునరావు అవకాశమున్నంతవరకు సహాయం చేశాడుకాని, వ్యవసాయ విశ్వవిద్యాలయంమాత్రం దాని కనీస సౌకర్యాలకు చిల్లిగవ్వకూడా మంజూరు చేసినట్లు లేదు. ఈ విశ్వవిద్యాలయ స్థితి చూస్తే పెళ్ళాంపిల్లల్ని పోషించలేని గృహయజమాని చందంగావుందా అనిపిస్తున్నది.

పొదలకూరు రిసర్చ్‌స్టేషన్ పేరు చిరుధాన్య పరిశోధనాకేంద్రమైనా, ప్రస్తుతం అందులో— జొన్నపరిశోధనే ప్రధానంగా జరుగుతున్నది. నెల్లూరు రిసర్చ్‌స్టేషన్ మొలగొలుకులో కొత్తకొత్తరకాలను తెస్తే; పొదలకూరుస్టేషన్ జొన్నలో విప్లవం తెచ్చిందనాలి. మన జిల్లాలో వరి క్రింద గర్భలక్షలఎకరాలుంటే, జొన్న యాభైవేల ఎకరాలలో సాగవుతున్నది. డెల్టాలో విస్తృతంగా ప్రధానఆహార పదా

—తరువాత 8 పేజీలో

## పొదలకూరు పరిశోధనాక్షేత్రంలో కంటికి విందుజేస్తున్న జొన్నపైరు




పొదలకూరు స్టేషన్‌లో సి ఎస్ హెచ్ 5 జొన్నకంకి



169 రకం జొన్న

# ఇందిరాగాంధీ

(మొదటిపేజీ తరువాయి)

[illegible]

## "ఇందిరమ్మకు ఏసు క్రీస్తు వారసుడా?"


[illegible] అన్నాడు ఒక విద్యావంతుడైన ఇందిరాగాంధీ వ్యతిరేకి!

[illegible] లేదు. వెంటనే ఆమె హస్తం చూపించింది.

తర్వాత వెంగళావలంలో సభ అర్ధ రాత్రి అయింది. అనా ఇనకేస్తే రాలనట్టు జన! వెంగళావలం ఎంత ఊరు; ఎంత మందివస్తారు [illegible] కాన్నాము. కానీ వెంకటాచలమే కాదు, తీసుకపోయి చవటపాలెం అవతల ఎక్కడైనా మామూలు పారె య్యండి; [illegible] వైతే అవ్వ [illegible] అని ఒకరు అన్నమాట [illegible] అయితే రోడ్డుమీద కారుపోవ టమే కష్టమైంది. ఆ ఉత్సాహం ఆ సంతోషం ఆ సంబరం చూస్తుంటే 'ఇసేం [illegible]

[illegible] ఎమర్జెన్సీలో తప్పులు జరిగినమాట నిజం; వాటివల్ల ప్రజలు ఇబ్బందులకు గురైన మాటా నిజం. అతే అవి చెయ్యాలని చేసిన తప్పులు కావు. మాకు సరైన సమాచారం అందకపోవడంవల్ల తప్పులను సవరించు కోలేకపోయాయి. అతే వాటికి విచారం వ్యక్తం చాము. [illegible] యింకా ఎమర్జెన్సీ [illegible] నే ఈ జనతా నాయకులు [illegible] వెయ్యటం చచ్చినపామును చంపడంగా వుంది! ఎమర్జెన్సీ వల్ల లాభాలు జరిగా యన్నది మాటపోరాదు ధరలు తగ్గాయి, స్మగ్లింగు పోయింది, దొంగరవాణాలు తగ్గాయి, దేశం ఉన్నతస్థితికి రాగల్గింది. అంతెందుకు [illegible] ప్రధాని [illegible] కూడా ప్రశంసించాడుకదా? - అని సమర్థించింది.


# రాపూరు అసెంబ్లీ నియోజకవర్గం ఓటరు మహాశయులకు విజ్ఞప్తి



అయ్యా!

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో జనతాపార్టీ అభ్యర్థిగా నేను రాపూరు నియోజకవర్గమునుండి పోటీ చేయుచున్నాను.

తగిన వ్యవధి లేనందున నిర్ణయమునకు ముందే మిమ్ములను కలుసుకొనలేకపోయాను. త్వరలో మిమ్ములను స్వయముగా కలుసుకొనగలను.

మీ సహాయ, సహకారములు అందజేయవలసినదిగా మిమ్ములను కోరుచున్నాను.

ఇట్లు,

దేగా నారసింహారెడ్డి

(Space Donated by B. Raghurami Reddy)


[illegible]

## మేము-మీరు

(8వ పేజీ తరువాయి)

[illegible]

## ఎలక్షన్ రాజకీయాలు

(6వపేజీ తరువాయి)

[illegible] రెడ్డి అనేఆయన్ను ఆనం వెంకటరెడ్డి వేయించాడని ఒక ఆరోపణ.

[illegible] మేనకూరు బాలకృష్ణారెడ్డి ప్రచారంలో ముందు మిగిలాడు; [illegible] పూర్వాశ్రీగాడు, అందరివద్దా మాటతీసు కున్నాడు. [illegible] ఆ నియోజక వర్గంలో అనుకూలత, ప్రతికూలతలు రెండూ దృఢంగానే కలకత్తాయి. ఆర్ డి ఆర్. అభ్యర్థిత్వ పట్ల చాలా నీరసమైన అభి ప్రాయం కనబడుతుంది. ఆయనకు దొడ్డా [illegible]

—జి.కె.రావు

[illegible]


అన్నిరకముల

రబ్బరు స్టాంపులకు



అరుణా

రబ్బరు స్టాంపు వర్క్సు

రాయాజీవీధి నెల్లూరు-1

అన్నిరకముల ముద్రణములకు

అరుణా ప్రింటర్స్

శివ్వరాజా గారివీధి - నెల్లూరు



# AUCTION NOTICE

**The Nellore District Co-operative Marketing Society Limited. No. V 516**

**Stonehousepet :: Nellore.**

## STANDARD 20 VAN FOR SALE

The Standard 20 Van A P. N. 9032 belonging to the Nellore District Co-operative Marketing Society Ltd, Nellore is in good running condition which will be sold in public auction in the Head Office of the society at Stonehousepet, Nellore on 15-2-1978 at 11 A. M. by the President, the Nellore District Co-operative Marketing Society. The terms and conditions of sale can be obtained from the Business Manager, of the society on written requisition during working hours of the society on any working day.

(Sd. A. P. R. RAJU,
Business Manager

## కర్మక్రతువులు



యం. జయగోపాల్
సంతపేట - నెల్లూరు.

తేది 28-1-78 శనివారం
స్వర్గస్థులైనారు.
వారి
కర్మక్రతువులు

తే 9-2-78 ది గురువారం పెద్దకర్మ
నెల్లూరు, సంతపేట, సుదర్శనవారి వీధిలో
జరుగును.

యం. పాండురంగమునాయుడు
యం. వేణుగోపాల్
—అన్నలు, నెల్లూరు.



PHONE : 990 P. P

## ఇండియన్ ఖాదీ సెంటర్

(ఖాదీ బండారు ప్రక్కన)
ట్రంకురోడ్డు — నెల్లూరు.

మావద్ద అన్నిరకములైన
పొందూరు ఉద్దఖద్దరు ధోవతులు, ఎం. ఎల్. ఎ. వెండి జరీపేటు ధోవతులు, కండువాలు, షర్టింగులు, నాణ్యమైన ఖద్దరు ప్యూర్ శిల్కు షర్టింగులు మరెన్నోరకాలు సరసమైనధరలకు లభించును.
— ఖాదీ టెరికాట్ ప్యాంట్సు షర్టింగ్సు మా ప్రత్యేకత —
అన్నిపార్టీల జండాలు లభించును. దయచేసి మా షాపుకు విచ్చేయండి.



## ఎలక్షన్ పోస్టర్లు

రాజకీయ పార్టీల గుర్తులు మావద్ద వున్నవి.

వాల్‌పోస్టర్‌లు, డోరుపోస్టర్‌లు, కరపత్రాలు ఎంత త్వరగా కావలెనన్నా ప్రింటుచేసి యివ్వగలం.

జవహర్ ప్రెస్

ఫోన్ 1908 పొగతోట, నెల్లూరు.



## ఎలక్షన్ బ్యానర్‌లు

మీకు కావలసిన అన్నిరకముల రాజకీయ పార్టీల గుర్తుల జండాలు, బ్యానర్‌లు సకాలంలో తయారు చేసి యివ్వబడును.
విచ్చేయండి
వినాయక
ప్రింటింగ్ & డయింగ్ వర్క్స్
కాపువీధి - నెల్లూరు


# శివారెడ్డి పద్యాలు

### నెల్లూరు టౌను

ఎన్నికల్లా శేవు ఏమొద్దు నెల్లూరు?
ఆనగనగనగ నన్ను ప్రకటించి
కాంగ్రెస్‌వర్క్ చేసి కాంపటీబాకండి
చెత్తపాలిటిక్సు క్రొత్తరాకు!

నలిగిపత్తవుంత నాకోసమొద్దాయా
ము తోమోపివోట్లు, ముందునుయ్యి
వెనుకగొయ్యి, నాకు ఎందుకొచ్చినబాధ
వుతయతారకంగ వుంపెపోర్ది!

కమ్యూనిష్టులైతే కలను సాగించొచ్చు,
శక్తిసత్తియైతే యెత్తవచ్చు
ధ్వజము, కాంగ్రెసోక ప్రతివారుమావారు
రాసెదెట్ట గిటము దాసెదెట్ట?

ఓట్లుయిస్తె వస్తె వోడొచ్చుగెంవొచ్చు
తప్పకుండ జనత, సెప్పసేము
శెట్టిగారు గెల్పు, గట్టెక్క శ్రీ కే. వి.
సుబ్బారెడ్డి తూడి సూటిరాక.

### ఆనం సంజీవి

ఆనం సంజీవంటె
పానము అపేక్షనాకు పసివాడైనా
ఏనాయకులకు గూడా
తాను తీసిపోడు, కోపతాపాలేంటి?

పదవులంటె ఆశ ప్రతివాదికుండేది
పార్టీమార్చనోడు నవరుకొరకు
ప్రాకులాడనోడు వాకంటికగవళ్ళ
యింతవరకు, సంజీవి ఎంతొమెరగు!

అనువుగాంటిదోట, అనుమానముగుదోట,
తరక తాల్చక్రింద తనకు లెక్క
గట్టుదోట వుండగాదు, లక్షలురాని
పోని, పార్టి యెట్టిదైనకాని.

### కోవూరు

మాటసాగినోడు మర్యాదగలవాడు
తల్లి యిందిరమ్మ తరపువాడు
పేదసాదకీయ్ను పెట్టింది దీపమ్ము
పెళ్ళకూరు కోట్లు కొల్లకొట్టి.

ఎర్రమట్టిదెబ్బి యె పాన బూశారు,
పీక గడిగినారు గోడలన్ని
వొక్కవోటురాదు వోడేటాయమ్మ
ఎర్రదళము, వాళ్ళదేంటిలెక్క.

## అభ్యర్థుల నిర్ణయం
(2 వ పేజీ తరువాయి)

(2 వ పేజీ తరువాయి)

రాజగోపాలరెడ్డి దురదృష్టవంతుడు అయన అందర్నీ పల్లకీ ఎక్కించడానికి చిత్తశుద్ధితో వ్యయప్రయాసలకు గురియవుతాడే కాని, అతని విషయం వచ్చేవరకు అతని ఆప్తులనుకునేవారుకూడా కొంచమైనా శ్రమ తీసుకోరనిపిస్తుంది. అందుకే దురదృష్టవంతుడంటున్నది. నెల్లూరులో ఈ నిర్ణయానికి ముందే ఒక పుకారు—ఒక జనతా నాయకుడు వెంకటరెడ్డి వర్గం తన నియోజకవర్గంలో తనకు హృదయపూర్వకంగా పనిచేసేట్టు, భక్తవత్సలురెడ్డి టిక్కెటుకు తాను సహాయపడేట్టు ఒప్పందానికి వచ్చారని పుకారు లేగింది. రాజగోపాలరెడ్డికి టిక్కెటు రాకపోవడం తప్ప దీనికి ధృవీకరణ ఏముంది? పార్టీ నిర్ణయించినా రాజగోపాలరెడ్డిమాత్రం తన నిజాయితీని రుజువు చేసుకోవాలి; భక్తవత్సలురెడ్డికి హృదయపూర్వకంగా పనిచేయాలి!

జనతాలో సులభంగా టిక్కెటు సంపాయించుకోగలిగినవాడు శ్రీ శేగా నారసింహారెడ్డి. శ్రీ వై. సి. రంగారెడ్డి రాపూరు సీటుకు పట్టుబట్టాడు; అందువల్లనే అది ఢిల్లీకి పోయింది. కాని అక్కడ జనతా భాగస్తులలో ఏమనుకున్నారో ఏమో, ఆనం సంజీవరెడ్డి రాపూరు సీటుకు పట్టు బట్టకేదట్టుదాంతో వారసి పోరెడ్డి! రాష్ట్ర వచ్చింది. మరి, ఆదినారాయణరెడ్డి, నరసింహాప్రసాద్ గారలు కూడా జనతా టిక్కెటుకు దరఖాస్తు పెట్టారుగదా, వాళ్ల పేర్లు పరిశీలనకు రాలేదా? అందులోనూ అంతరంగిక రాజకీయాలేమైనా వున్నాయా?

ఉదయగిరి వెంకయ్యనాయుడు గారికి యిద్దాం; అనుకున్నదే.

★ ★ ★

సంజీవరెడ్డి వైదొలగడంతో ఇదిరా కాంగ్రెస్‌లో అభ్యర్థుల నిర్ణయంలో గొడవలే లేకుండాపోయాయి. జనతాలో వలె రభసలేదు; అదే వారికి మంచిదైంది. చూడి, మంచివాడనుకున్న అభ్యర్థిని పిలిచి నియమించుకునే అవకాశం లభించింది. ఆత్మకూరులో డాక్టర్ సుందరరామరెడ్డి అభ్యర్థిత్వం ఊహించనిదేగదా! కాని గూడూరు, సూళ్ళూరుపేట సీట్లకు సంబంధించి కోట వాకాడు వివాదం తప్పలేదు. అయితే చెరి ఒకటి తీసుకొని పైన్నే సర్దుబాటైనారు. ఎన్నికలవరకైనా కోట వాకాడు భాయి భాయీగా వుండాలనుకున్నారట; అది హిందీ చీనీ భాయిభాయీ అవుతుందో, గాలుతీగా [illegible] అవుతుందో 4 వేది తర్వాత చెప్పుకుందాం!

ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థులు పదకొండుమందిలో ఏడ్గురు ఎన్నికలకు కొత్తవారుకావడం విశేషం. జనతాలో ఇద్దరు, బ్రహ్మం కాంగ్రెస్‌లో ఆర్గురు కొత్తవారు.

★ ★ ★

అభ్యర్థుల నిర్ణయంలో బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్ ఎంతోహాయిని అనుభవించింది. పోటీలు లేదు, వివాదాలు లేదు, తగాదాలు లేదు. గెలుపు ఓటముల సంగతిదేవుడెరుగు, ఇప్పుడుమాత్రం బ్రహ్మాండం! ★

## సినిమా
(9 వ పేజీ తరువాయి)

(9 వ పేజీ తరువాయి)

వేటూరి రామకృష్ణ రాసిన కథకు ముళ్ళపూడి వెంకటరమణ మాటలు సమకూర్చారు. సంగీతం మహదేవన్. మహత్యంమధ్యలో శ్రోతలను పులకరింపచేసిన సద్గురు హుస్సేన్ మాండొలిన్ వాద్యం అందులోనూ వినగలం. చిత్రాన్ని మరింత అందంగా చూపించే ఇషాన్ ఆర్యా ఛాయాగ్రహణం.

ఇందులో వాణిశ్రీ, శ్రీధర్, మోహన్‌బాబు, అల్లు రామలింగయ్య, రావుగోపాలరావు, కాంతారావు, ముక్కామల, సాక్షి రంగారావు, అశోక్‌కుమార్, సూర్యకాంతం, జి. వరలక్ష్మి, వాలం తదితరులు వున్నారు.

బాపు 'సీతాకళ్యాణం' లండన్ ఫిలిం ఫెస్టివల్‌కు ఎన్నికయిందట.

### భీంసింగ్ మరణం

ప్రఖ్యాత తమిళ దర్శకుడు భీమ్‌సింగ్ 16 తేది హఠాత్తుగా మరణించాడు. తమిళ చిత్రాల్లో క్రొత్తదనం తెచ్చినవాడు భీమ్‌సింగు అన్నది. ఆయన తెలుగు వాడట. తెలుగు చిత్రాలకుకూడా దర్శకత్వం వహించాడు. ★

## ప్రశ్నలు
(9 వ పేజీ తరువాయి)

(9 వ పేజీ తరువాయి)

అప్పుడు శ్రీవాణీ ఫిలింస్‌వారు ఒకచిత్రం తీస్తూ ఈ రత్నకుమారికి మంచి వేషం యిస్తామన్నారు. అందుకనేనేమో పేరును వాణిశ్రీగా మార్చుకుంది. కాని ఆ చిత్రంలో ఆ వేషంమాత్రం రాలేదు—పేరు మార్చుకున్న శుభలగ్నం బాగుంది.

జి. నీలిమ నెల్లూరు

హీరోయిన్లకే హీరోయిన్ల కున్నంత మాన సంఘాలు లేవు. ఎందుచేత?

★ ఎందుకు లేవు? చాలాచోట్ల వున్నాయి. ★


## హోటల్ నవయుగ

(ఎయిర్ కండిషన్డ్)

మైలాపూర్ - మద్రాస్ 600004.
ఫోన్ :76164

ఆకలితో అలసిపోయినవారికి
కనువిప్పుకల్గించు కన్నెనిభోజనం.

మాంసాహారప్రియులకు
మతిపోయేటంత మత్తెక్కించు భోజనం.

అభిమానించే ఆంధ్రులకు
అమలాపురం అవకాయతో భోజనం.

నెల్లూరువారికి నెల్లూరును మరపించు
'ఏ' క్లాసు సన్న మొలగొలుకుల బియ్యం
అచ్చం తెనుగుభోజనం.

మద్రాసుకు వచ్చినపుడు
మరచిపోకండి.
మీ సంతోషమే మా ఆనందం.

హోటల్ నవయుగ
మద్రాసు



# నెల్లూరు నియోజకవర్గానికి

ఇందిరా కాంగ్రెసు అభ్యర్థిగా

## శ్రీ కె. వి. సుబ్బారెడ్డి నిర్ణయింపబడ్డాడు.

★

ఆయన విద్యావంతుడు, యువకుడు, ఉత్సాహి. మునిసిపల్ కౌన్సిల్‌లో పట్టణాభివృద్ధికోసం నిరంతరం కృషిచేసిన అనుభవజ్ఞుడు. ఆయన గెలుపు ఈ జిల్లా రాజకీయాలలో ఒక పెద్ద మలుపు కాగలదు. మీ పవిత్రమైన ఓటు శ్రీ కె. వి. సుబ్బారెడ్డికి వేసి గెలిపించ వలసినదిగా ప్రార్థిస్తున్నాము.



★

—నెల్లూరు నియోజకవర్గ ఇందిరాకాంగ్రెసు సంఘం

# సర్వేపల్లి నియోజకవర్గానికి



ఇందిరా కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయింపబడిన

## శ్రీ సి. వి. శేషారెడ్డి

మన నియోజకవర్గ ప్రజలకు అత్యంత సన్నిహితుడు, మనలో ఒకడు, మన సమస్యలకోసం, మన ఇబ్బందులు పరిష్కరించడంకోసం, మనలో ప్రతిఒక్కరికీ సాయపడడంకోసం నిత్యం నిర్విరామంగా కృషి జేసే నిస్వార్థపరుడు ఆయన అటువంటి సామాన్యుణ్ణి గెలిపించడం మనల్ని మనమే గౌరవించుకోవడం.

శేషారెడ్డిగారికి ఓటువేసి, గెలిపించి, మన నియోజకవర్గానికి నిజమైన ప్రజాప్రతినిధిని ఎన్నుకొందాము.



—సర్వేపల్లి నియోజకవర్గం ఓటర్లు.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170. Thipparajuvari Street, Nellore (A. P.)